
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
3 వరంగల్
శనివారం 13 జూలై 2024



> పాత కక్షలు బుసలు కొడుతున్నాయి..
> ప్రేమ ఉన్మాదంగా మారుతోంది..
> బంధాలు ఉరి తాళ్లవుతున్నాయి..
> ఓరుగల్లు రక్తసిక్తం అవుతోంది...

వరుస హత్యలు.. కత్తుల దాడులతో ప్రజలు భీతిల్లుతున్నారు. కట్టుకున్నేడే కాలయమడై కత్తులతో దాడి చేస్తే... ప్రేమించి న పెళ్లి చేసుకున్న అమ్మాయి దక్కలేదని ప్రేమికుడు ఉన్మాదానికి దిగితే.. ప్రాణాలు గాలిలో దీపంలా ఆరిపోతున్నాయి. ఏ క్షణాన.. ఏం జరుగుతుందో అనే భయం నీడలో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా హత్యల సంస్కృతి పెరిగి పోతుండటం ఓరుగల్లువాసులను కలవరానికి గురి చేస్తోంది. పోలీసులు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నా.. క్షణికావేశంతో చేస్తున్న హత్యలతో కాకతీయ గడ్డ నెత్తురోడుతోంది.

రక్తచరిత

ఓరుగల్లును వణికిస్తున్న హత్యలు

- ఖూనీలకు దారితీస్తున్న క్షణికావేశాలు
- కనుమరుగవుతున్న మానవ సంబంధాలు
- ప్రేమ, భూమి, మనస్పర్థలే కారణాలు
- రెండు నెలల్లో పెరిగిపోయిన నేర ప్రవృత్తి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

వరుస హత్యలు, దాడులతో వరంగల్ ఉమ్మడి జిల్లా వణికిపోతోంది. ప్రశాతంగా ఉండే ఓరుగల్లు ప్రాంతంలో రెండు నెలలుగా వరుసగా జరుగుతున్న హత్యలతో ప్రజల్లో భయాందోళన వ్యక్తం అవుతోంది. ప్రధానంగా బంధాలు, బంధుత్వాలు మరిచి సొంతవారినే హతమారు స్తున్న ఘటనలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారు తున్నాయి. చిన్న చిన్న విషయాలకు క్షణికావేశాలకు గురై హత్యలకు పాల్పడతున్నారు. మానవ సంబంధాలు మరిచి మృగాలుగా ఆలోచిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. విచ్చలవిడిగా లభిస్తున్న గంజాయి, డ్రగ్స్, మద్యం కూడా నేర ప్రవృత్తిని పెంచేందుకు దోహదపడుతోందనే చర్చ జరుగుతోంది.

తాజాగా శుక్రవారం సాయంత్రం వర్ధన్నపేట మండలం ఇల్లందు గ్రామానికి చెందిన ఊర కృష్ణ పాత కక్షలతో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కల్లెం విజయ్‌పై కత్తితో దాడికి దిగారు. అడ్డు వచ్చిన విజయ్ మిత్రుడు రాజ్‌కుమార్‌కు కూడా కత్తి గాయాలయ్యాయి. ఇద్దరు కూడా ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో ఎంజీఎంకు చికిత్స నిమిత్తం తరలించారు. కృష్ణ కుమార్తెను విజయ్ ప్రేమించినట్లుగా స్థానికులు పేర్కొంటున్నారు. అయితే పెద్దమనుషులు విజయ్‌ని మందలించి, అమ్మాయిని మరిచిపోవాలని హెచ్చరిస్తూ రూ.50వేల జరిమానా విధించారు. ఇదే విషయంపై కృష్ణ - విజయ్‌ల మధ్య వివాదం ఉండగా, వన భోజనాల అనంతరం ఇద్దరి మధ్య జరిగిన గొడవ.. కత్తిపోట్ల వరకు వెళ్లింది. అలాగే శుక్రవారం గీసుకొండ మండలం జాన్‌పాక వద్ద రవి అనే వలస కూలీని గుర్తుతెలియని వ్యక్తులు తలపై దాడి చేసి హతమార్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రవిపై ఎవరు దాడి చేసి హతమార్చారు..? ఎందుకు హత్య చేశారో? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఒకే రోజు రెండు సంఘటనలు జరగటం కలకలం రేపుతోంది.


ఎల్లంబజార్‌లో బండరాయితో కొట్టడంతో మృతిచెందిన వీరభద్రాచారి

భార్య దక్కలేదని..

జూలై 11వ తేదీ గురువారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల 16 చింతల తండాకు చెందిన దీపిక అనే అమ్మాయిని నాగరాజు ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొన్నాళ్ల తరువాత నాగరాజుతో ఉండలేక దీపిక తన పుట్టింటికి వచ్చేసింది. అయితే దీపిక తనతో కాపురానికి రావటం లేదని నాగరాజు అమ్మాయి ఇంటిపై దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో ఆరు బయట నిద్రిస్తున్న అమ్మాయి తల్లితండ్రులు బానోతు శ్రీనివాస్, సుగుణలను కత్తి దాడి చేసి హత్య చేశాడు. తనకు ఎదురుగా వచ్చిన దీపికతో పాటు మదన్‌లాల్‌పై దాడికి పాల్పడి పరారయ్యారు. శుక్రవారం పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. భార్య కాపురానికి రాకపోతే పోలీస్‌స్టేషన్, కోర్టు, లేదంటే పెద్ద మనుషుల సమక్షంలో తేల్చుకోకుండా ఉన్మాదిగా మారి ఇద్దరి ప్రాణాలు తీయటం రాష్ట్రవ్యాప్తంగా రేపుతోంది.

మనస్పర్థలతో..

ఈ నెల 9వ తేదీన వరంగల్‌లోని చెన్నారెడ్డి కాలనీలో మంద చరణ్, స్వప్న దంపతుల మరణం పలువురిని కలిచివేసింది. భార్యభర్తల మధ్య మనస్పర్థలు రావటంతో భార్యను హత్య చేసి, తాను ఉరి వేసుకుని అత్మహత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. వీరి క్షణికావేశం

మిగతా 6వ పేజీలో..

మరికొన్ని సంఘటనలు

- జూన్ 1వ తేదీన మిల్స్‌కాలనీలోని ఓ బిర్యానీ పాయింట్ వద్ద ఒక రూపాయి విషయంలో తలెత్తిన వివాదంలో ఇసంపల్లి ప్రేమ్‌సాగర్‌ను జన్ను అరవింద్ నెట్టివేయటంతో కింద పడి తలకు గాయాలు కావటంతో ప్రేమ్‌సాగర్ అక్కడికక్కడే మృతి చెందారు.
- జూన్ 22వ తేదీన హనుమకొండ పట్టణంలోని రెవెన్యూకాలనీ నాగేంద్ర నగర్‌లో దంపతుల మధ్య గొడవతో భార్య మంజులను భర్త అశోక్ గొంతు నులిమి హతమార్చారు. ఈ కేసును మరో వ్యక్తిపై నెట్టేందుకు ప్రయత్నించగా, పోలీసుల విచారణలో అశోక్ నిందితుడిగా తేలటంతో అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు.
- జూన్ 30వ తేదీన వరంగల్ ఎల్లంబజార్ ప్రాంతానికి చెందిన వీరభద్రాచారిపై బండరాయితో దాడి చేసి పెరుకవాడకు చెందిన టి.రవీందర్ హత్య చేశారు. వ్యక్తితగ కక్షలతో హత్యకు పాల్పడ్డట్లు గుర్తించి, నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు.
- జూలై 7వ తేదీన నర్సంపేట పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో బెల్ట్ షాపు నిర్వాహకుడు షేక్ రహీంపాషా (44)ను మద్యం కోసం హత్య చేశారు.

కూతురిని ప్రేమించాడని..

- వర్ధన్నపేటలో యువకుడిపై హత్యాయత్నం
- అడ్డొచ్చిన మేనల్లుడికి గాయం
- సినిమా థియేటర్‌లో ఘటన
- భయకంపితులైన జనం

వివరాలు : 5లో..

భార్యను దక్కకుండా చేశారని కక్ష

- ప్లాన్ ప్రకారం అత్తమామల హత్య
- 16 చింతల్‌తండా జంట హత్యల కేసులో నిందితుడి అరెస్టు
- వివరాలు వెల్లడించిన డీసీపీ రవీందర్


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

కాంగ్రెస్ పాలనలో పెట్రేగిపోతున్న అఘాయిత్యాలు

- రౌడీలు ఖద్దరు బట్టలు వేసుకుని దందాలు చేస్తున్నారు..
- జంట హత్యల కేసులో పోలీసుల వైఫల్యం
- బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసుల వేధింపులు
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆగ్రహం

రాంనగర్, జూలై 12: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రౌడీలు ఖద్దరు బట్టలు వేసి దందాలకు తెగబడ్డారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం సామన్యుడికి రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం హనుమకొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు.

కొద్దిరోజులుగా రాష్ట్రంలో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో హత్యలు, మాన భంగాలు, పోలీసుల వేధింపులు ఎక్కువయ్యాయని విమర్శించారు. చెన్నారావుపేట మండలం 16 చింతల్ తండాలో జరిగిన జంట హత్య ఘటనలో పోలీసుల వైఫల్యం స్పష్టమైందని పెద్ది సుదర్శన్‌రెడ్డి ధ్వజమెత్తారు. జంట హత్యలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కూడా పోలీసులు కేసులు పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. తొర్రూరులో కాంగ్రెస్ వైఫల్యాన్ని ప్రశ్నించిన యువకుడిని పోలీసులు కొట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ సోషల్ మీడియా వేదికగా రోజుకో పోస్టు పెడతామని ఆయన తెలిపారు. ఈనెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఐఏఎస్, ఐపీఎస్‌లతో సమీక్షా సమావేశం ఉన్నట్లు తెలిసిందని, ఇందులో రాష్ట్రంలో, వరంగల్‌లో జరిగే నేరాలపై చర్చించాలని పెద్ది సూచించారు. పోలీసుల పోస్టింగ్స్‌లో ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకుంటున్నారని సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. శాంతి భద్రతలు వైఫల్యం కావడానికి అసమర్థ అధికారులకు పోస్టింగులు ఇవ్వడమే కారణమన్నారు.

కేసీఆర్ కుటుంబం అవినీతిమయమైందని కడియం శ్రీహరి వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన కడియం శ్రీహరి.. అలా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. జీవితంలో కాంగ్రెస్‌కు ఓటెయ్యనని పదేపదే చెప్పిన కడియం శ్రీహరి.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన తన కూతురు కావ్యకు కూడా ఓటు వేయనట్టున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై కుట్రలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ కుట్రలు తిప్పికొడుతూ ప్రజల పక్షాన నిలుస్తామని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని పెద్ది సుదర్శన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో నేతలు నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి, నార్లగిరి రమేష్, సారంగపాణి, జనార్దన్ గౌడ్, జోరిక రమేష్, రంజిత్‌రావు, పులి రజనీకాంత్, నయీమ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి సీతక్క



కొత్తగూడ(మహబూబాబాద్ జిల్లా), జూలై 12 : ప్రజాసంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం అని, అధికారులు అంకితభావంతో ప్రజలకు అందుబాటులో ఉండి, సేవచేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె వినతులు స్వీకరించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అన్ని శాఖల పరిధిలో చేపట్టిన చేపట్టబోయే పనుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రోడ్లు, భవనాల నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అయినా స్పందించకుంటే పనులను రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టర్లకు రెండుకు మించి పనులను కేటాయించవద్దన్నారు. రోడ్లను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు తాగునీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులు సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సకాలంలో వైద్యం అందించాలన్నారు. కొత్తగూడ, గంగారం మండలాలు పూర్తిగా అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలు అని అన్నారు. అధికారులు ఈ మండలాలపై దృష్టి సారించి, అభివృద్ధి చేయాలని సూచించారు. యువత డ్రగ్స్, మాదకద్రవ్యాల బారీన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా, ఎంపీడీవో కార్యాలయం అవరణంలో నిర్వహించిన వనమహోత్సవంలో మంత్రి సీతక్క, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, ఎస్పీ సుధీర్‌రామనాథన్ కేకన్ మొక్కలు నాటారు. కొత్తగూడ మండలంలోని పలు రోడ్ల పనులను ఆమె ప్రారంభించారు.

నెలకు రెండుసార్లు 'ప్రజాదర్బార్'

కొత్తగూడ, గంగారం మండలాల ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నెలలో రెండు సార్లు ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు సీతక్క పేర్కొన్నారు. జిల్లా స్థాయి అధికారులు గ్రామాలలో పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు.


వజ్రేశ్వరి మాతగా దర్శనమిస్తున్న భద్రకాళి

మహా వజ్రేశ్వరిగా భద్రకాళి

ఏడో రోజుకు చేరిన శాకంబరీ ఉత్సవాలు

వరంగల్ కల్చరల్, జూలై 12: భద్రకాళి ఆలయంలో శాకంబరీ ఉత్సవాలు శుక్రవారానికి ఏడో రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం పూర్తి చేసిన అనంతరం అమ్మవారు ఉత్సవ మూర్తులకు కాళీక్రమాన్ని అనుసరించి విప్రచిత్త అలంకారాన్ని నిర్వహించగా భద్రకాళి అమ్మవారికి శోడశీక్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తి అయిన మహా వజ్రేశ్వరిగా అలంకరించారు. శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలోభక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. అన్నదాన సత్రంలో భక్తులకు భోజన ప్రసాదం ఏర్పాటు చేశారు.

'మహిళాశక్తి'ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, జూలై 12: ఇందిరా మహిళా శక్తి పథకాన్ని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ సత్య శారదదేవి ఆకాంక్షించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి అమలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇందిరా మహిళా శక్తి పథకం ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో 1,763 మంది లబ్ధిదారులకు వచ్చే వంద రోజుల్లో పాడిగేదెల పెంపకం, పౌల్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్, మిల్క్ పార్లర్లు, మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లు, వ్యవసాయ అద్దె పరికరాల కేంద్రం లాంటి 14 రకాల సెక్టార్లలో జీవనోపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి బాలకృష్ణ అధికారులు పాల్గొన్నారు.


మహిళా శక్తి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టర్‌ను కలిసిన మార్నేని

కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సత్య శారదాదేవిని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ కలెక్టరేట్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు రవీందర్‌రావు పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఆర్డీవో లేక ఇబ్బందులు

పేరుకుపోతున్న దరఖాస్తులు

వరంగల్ కలెక్టరేట్, జూలై 12: భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వరంగల్‌కు పూర్తిస్థాయి ఆర్డీవో లేకపోవడంతో దరఖాస్తులు పేరుకుపోతున్నాయి. ఇక్కడ పని చేస్తున్న ఆర్డీవో సిడాం దత్తుపై అవినీతి ఆరోపణల కారణంతో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. దీంతో నర్సంపేట ఆర్డీవో విధులు నిర్వహిస్తున్న కృష్ణవేణికి తాత్కాలిక వరంగల్ ఆర్డీవో బాధ్యతలు అప్పగించారు. కానీ డిజిటల్ కీ లేదనే కారణంతో దరఖాస్తులను పరిష్కరించడం లేదని తెలుస్తోంది. నర్సంపేట, వరంగల్ రెండు ప్రాంతాల్లో ఒకే వ్యక్తికి డిజిటల్ కీ కేటాయించడంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయి ఆర్డీవో నియామకం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


పాకాలలో సాగునీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

పర్యాటక కేంద్రంగా పాకాల అభివృద్ధి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఖానాపురం, జూలై 12 : పాకాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం పాకాల సరస్సు తూముల నుంచి సాగునీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. తొలుత కట్టమైసమ్మకు పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వర్షాలు సంవృద్ధిగా పడి సరస్సు మత్తడిపోసి రెండు పంటలకు సరిపడా సాగునీరు అందాలని కట్టమైసమ్మను వేడుకున్నట్లు తెలిపారు. ఆయకట్టు పరిధిలోని 18వేల ఎకరాలకు సాగునీటిని అందించే సామర్థ్యంతోనే ఉన్నాయని, వాటిని ఆధునీకరించి పెరిగిన సాగు విస్తీర్ణానికి అనుగుణంగా 30వేల ఎకరాల సాగుకు చివరి ఆకట్టు వరకు సాగు నీరందించేందుకు పునఃనిర్మాణం చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. తూములకు మరమ్మతులు చేపట్టి సాగునీటి వృథాను అరికడతామన్నారు. పాకాల కట్ట (బండ్)ను బలోపేతం చేయడంతో పాటు కాలువలు, తూములను ఆధునీకరించేందుకు అంచనాలు రూపొందించేందుకు ఆదేశాలు వచ్చాయన్నారు. పర్యాటక కేంద్రంగా పాకాల అభివృద్ధి


పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం..

కాలుష్య రహిత సరస్సుల్లో ప్రపంచంలోనే 7వ స్థానంలో నిలిచిన పాకాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ విషయమై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. తుంగబంధం తూము నుంచి చిలుకలగుట్ట వరకు రోప్ వంతెన నిర్మాణం చేపట్టి చిలుకలగుట్టపై కాటేజీల నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, నర్సంపేట ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బత్తిని రాజేందర్, ఐబీ ఈఈ సాల్మన్‌రాజు, డీఈ రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు, వీరమనేని సాగర్‌రావు, చెడిపాక ఉపేందర్, బొల్ల భిక్షపతి, లాల్‌సాబ్, మారగోని లింగయ్య పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి REQUIRES
DTP ఆపరేటర్లు కావలెను
అర్హత : తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ చేయగలగి ఉండాలి
అనుభవం : కమర్షియల్ అడ్వర్‌టైజ్‌మెంట్‌ను QuarkExpress, Photoshop గ్రాఫిక్స్ నందు ఆకర్షణీయంగా (తెలుగు/ ఇంగ్లీషు) డిజైన్, తెలుగు టైపింగ్ చేయగలిగిన డి.టి.పి. ఆపరేటర్లు మడికొండ యూనిట్‌లో పని చేయుటకు కావలెను.
Interested candidates may Walk-in on 16.07.2024 at Office Premises from 5:00 PM.
Address : Andhra Jyothi Buildings, Sy.No.1054, Madikonda, Hanumakonda -506 142.
Contact : 9866572547

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
10.45,2.30,6.00,10.00
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (One Day)
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
తారకరామ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30
సాయిరంగ 70ఎంఎం - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.30,5.45,9.30
రాజ్యలక్ష్మి 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 10.45,2.30,6.15,10.00
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
వైజయంతి ఎ/సి - నాచారం 10.30,2.00,5.30,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 7.40,8.00,8.30,12.05, 11.35,3.10,6.55,7.15, 10.45 తమిళ్ : 9.15, 7.10 హిందీ: 10.15pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 9.00,10.35,12.50,2.20 4.25,6.00,7.00,9.50,10.50 హిందీ : 10.00,4.15,10.40
తమిళ్ : 9.30,4.30,11.30
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,12.30,4.00,7.30,10.55
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,12.30,4.00,7.30,10.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 8.15,8.40,11.50,12.05
సైబ్రామాల్ - సనత్‌నగర్ 9.00,12.30,4.00,7.30,10.55
6.15,7.00,10.00,10.50
9.15,10.00,11.15, 12.45,3.00,4.25,6.45, 7.05,10.30,10.40 తమిళ్ : 3.20,10.50
10.45,11.45,2.30, 6.15,10.00,11.00
మూవీమ్యాక్స్ మౌలాలి 8.30,12.00,3.30,7.00,11.00
8.00,8.15,11.45,3.15,6.45,9.15
అపర్ణ వన్ - నల్లగండ్ల 9.00,10.00,12.30,1.25,4.00 4.10,7.05,7.30,10.55,11.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,9.30
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.00,6.30
రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ 11.00,2.30,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.45,2.15,6.00,9.30
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.15,2.45,6.30,10.00
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తాఖ్యారి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.15,6.00,9.15
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
రంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి క.మం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.45
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 10.45,2.30,6.30,10.15
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 10.45,2.30,6.15,10.00
స్వప్న 70ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,5.50,9.00
శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,2.45,6.30,10.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శివరంజని 70ఎంఎం - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.40,6.25,10.00
వెంకటేశ్వర 70ఎంఎం - తూప్రాన్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి 2.30,10.00
రాఘవేంద్ర 70ఎంఎం - బీబీనగర్ 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమాస్ ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

ఆటోలను దొంగలించిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు

బాలసముద్రం, జూలై 12: సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధి హంటర్‌రోడ్డులోని పద్మాక్షి గుట్ట ఏరియా ప్రాంతంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆటోలను దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని శుక్రవారం అరెస్టు చేశారు. సుబేదారి సీఐ సత్యనారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సా రాష్ట్రం, మట్కాక్టివ్ జిల్లా, ఉప్పల్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన రమేష్ పట్నాయక్(40), అతడి స్నేహితుడైన జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన వేములు సంతోష్(42)లు జల్సాలకు అలవాటుపడ్డాడు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి సమయాల్లో దొంగతనాలకు అలవాటుపడి పార్కింగ్ చేసిన ఆటోలను దొంగిలించడం వృత్తిగా ఎంచుకున్నట్లు సీఐ తెలిపారు. వీరి


ఇద్దరు వ్యక్తుల అరెస్టును చూపుతున్న సీఐ సత్యనారాయణరెడ్డి


నుంచి రూ.5 లక్షల విలువ చేసే మూడు ఆటోలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఇద్దరు దొంగలను చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బందిని సీఐ అభినందించారు.

రాధక్క సంతాప సభను జయప్రదం చేయాలి

కాళోజీ జంక్షన్, జూలై 12: గోదావరి లోయ ప్రతిఘటన పోరాట నాయకురాలు రాధక్క సంతాప సభను జయప్రదం చేయాల్సిందిగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కోరారు. సంతాప సభను పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు సమీపంలోని రోటరీ కమ్యూనిటీ హాల్‌లో ఈ నెల 14న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు సంతాపసభకు సంబంధించిన పోస్టర్లను హనుమకొండలోని కాళోజీ సెంటర్‌లో ఆవిష్కరించారు. న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్ అధ్యక్షతన జరిగే సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. గోవర్ధన్, ప్రగతి శీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, పార్టీ ఖమ్మం, వరంగల్ ఏరియా కమిటీ మోకాళ్ల మురళీకృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ పాల్గొంటున్నట్లు న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు తెలిపారు.


హనుమకొండ కాళోజీ సెంటర్‌లో సంతాప సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న న్యూ డెమోక్రసీ నాయకులు

SUPER HIT నేడే చూడండి



వరంగల్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఖమ్మం మహబూబ్‌నగర్ మెదక్ కరీంనగర్ నల్గొండ రంగారెడ్డి రాయచూర్
GLOBAL CINEMAS RELEASE

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 4వ వారం




శ్రీరామ 70ఎంఎం ఎ/సి - వనపర్తి
భువనేశ్వరి 70ఎంఎం ఎ/సి - ఐజా
పరమేశ్వరి 70ఎంఎం ఎ/సి - కొత్తకోట
తిరుమల 70ఎంఎం ఎ/సి - గజ్వేల్
నేషనల్ 70ఎంఎం ఎ/సి - కల్వకుర్తి
PARAM JYOTHI FILMS 9848028739

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 3వ వారం
తగ్గించబడిన టికెట్ రేట్స్
మల్టీప్లెక్స్ 295/-, 350/-, సింగిల్ స్క్రీన్ 175/-,110/-, 50/-



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ (3D) 11.00,2.30,6.00,9.30
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 10.45,2.30,6.10,10.00
మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 10.30,2.00,6.00,9.45
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.15,2.30,6.00,9.30
జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.15,9.30
తెలుగు 2D
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.05,2.45,6.30,10.10
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,5.45,9.15
నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.00,9.30
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
తాఖ్యారి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.30,6.00,9.30
శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.30,6.00,9.30
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.45,10.15
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.30,2.00,5.30,9.00
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.15,5.45,9.00
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.15,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి 11.00,6.30
తెలుగు 3D
వెంకటరమణ/పద్మావతి 70 - కాచిగూడ 2.15,6.00
సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్ 11.30,3.00,10.00
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.45,10.15
హిందీ 3D
వెంకటరమణ/పద్మావతి 70 - కాచిగూడ 11.00am
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.00,11.35,2.55,6.45, 10.05,10.20 హిందీ : 1.05, 10.25 తెలుగు (3D) : 11.35,6.30
ఆర్.కె. - బంజారాహిల్స్ తెలుగు (3D) : 11.00,2.45,6.30, 10.15 హిందీ: 4.05pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి తెలుగు (3D) : 9.10,12.35,4.10, 7.45,11.20 హిందీ (3D) : 7.35pm
అపర్ణ వన్ - నల్లగండ్ల 10.10,10.45,12.20,1.30, 3.50,4.15,7.40,10.35
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ తెలుగు (3D) : 9.35,1.20,4.05, 7.25,11.10 హిందీ: 10.50pm
సి.పి.పి.ఎల్ - మల్కాజిగిరి 12.55,11.15 తెలుగు (3D) : 9.10,12.35,4.10,7.45,11.20 హిందీ (3D) : 10.00,11.00
GLOBAL CINEMAS RELEASE



AMB CINEMAS GACHHIBOWLI, 12:45, 4:05, 7:20, 10:40 p.m.
PRASADS MULTIPLEX NTR GARDENS, 12:45, 5:25, 8:15, 11:05 p.m.
MUKTA A2 SENSATION (Fully Renovated) KHAIRATABAD, 6:30 p.m.
APARNA MALL NALLAGANDLA, 11:00, 1:10, 4:55, 7:50, 10:50 p.m.
PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR, 9:50 a.m., 1:10, 4:30, 7:50, 11:10 p.m. | SUJANA FORUM PRISTAGE MALL - KPHB, 9:50 a.m., 1:10, 4:30, 7:50, 11:10 p.m. | ICON HI-TECH - MADHAPUR, 10:00 a.m., 4:50, 7:50, 11:00 p.m. | NEXT GALLERIA MALL - PANJAGUTTA, 9:30 a.m., 12:50, 4:10, 7:30, 10:50 p.m. | IRRAM MANZIL, 9:45 a.m., 1:10, 4:30, 7:50, 11:10 p.m. | MUSARAMBAGH, 9:50 a.m., 1:10, 4:30, 7:50, 11:10 p.m. | CENTRAL MALL - PANJAGUTTA, 12:10, 3:30, 6:50, 10:10 p.m. | RK MALL - BANJARA HILLS, 12:45, 7:50, 11:10 p.m. | ATRIUM MALL - GACHIBOWLI, 9:45 a.m., 1:05, 7:50, 11:10 p.m. | PRESTON PRIME - GACHIBOWLI, 10:05 a.m., 7:30, 10:50 p.m. | GVK ONE - BANJARA HILLS, 10:40 a.m., 4:10, 7:30, 10:50 p.m. | MP MALL - KACHIGUDA, 10:00 a.m., 4:10, 7:30, 10:50 p.m. | GSM MALL - MIYAPUR, 12:40, 4:00, 7:20, 10:40 p.m. | SATTVA NECKLACE MALL - KAVADIGUDA, 10:40 a.m., 4:10, 7:30, 10:50 p.m. | ASHOKA - KUKATPALLI, 10:30 a.m., 1:40, 7:30, 10:50 p.m. | PRISM MALL - GACHIBOWLI, 9:40 a.m., 7:05, 10:25 p.m. | S2 CINEMAS - MALLAPUR, 12:10, 3:30, 6:50, 10:10 p.m. |
Cinépolis: LULU MALL - KUKATPALLY, 10:00 a.m., 1:00, 4:05, 7:40, 10:50 p.m. | MANTRA MALL - ATTAPUR, 10:30 a.m., 1:40, 4:30, 7:50, 11:00 p.m. | CCPL - MALKAJGIRI, 10:30 a.m., 1:40, 4:30, 7:50, 11:00 p.m. | SUDHA - SHALIBANDA, 10:00 a.m., 1:10, 4:20, 7:30, 10:40 p.m. | DSL VIRTUE MALL - UPPAL, 10:30 a.m., 1:40, 4:00, 7:00, 11:00 p.m.
MIRAJ: SHALINI SIVANI - DSKN, 1:20, 4:30, 7:40, 10:50 p.m. | BALANAGAR, 10:20, 1:30, 7:50, 10:50 p.m. | CHNADRA NAGAR, 11:00, 2:00, 7:40, 10:50 p.m. | MIYAPUR, 12:50, 7:40, 10:50 p.m. | MALKAJGIRI, 12:50, 7:40, 10:50 p.m.
ASIAN: CINE PLANET - KOMPALLY, 4:10, 7:45, 10:50 p.m. | M CUBE MALL - ATTAPUR, 4:05, 7:30, 10:30 p.m. |
MOVIE TIME: GACHHIBOWLI, 10:30 a.m., 1:30, 4:30, 7:30, 10:30 p.m. | AMEERPET, 10:00, 1:30, 4:30, 10:30 p.m. | SKY MALL SANATH NAGAR, 1:00, 4:00, 10:30 p.m. |
INDRA: VENKATARAMANA COMPLEX KACHIGUDA, 6:30 p.m.
AAA CINEMAS AMEERPET, 4:00, 7:30, 10:45 p.m.
TIVOLI: SECUNDERABAD, 10:20 a.m., 1:20, 7:50, 10:50 p.m.
MOVIE MAX: AMR MALL MOULALI, 10:30, 1:30, 4:30, 10:30 p.m.
SAI RAJA MUSHEERABAD, 11:00 a.m., 2:00, 6:00, 9:00 p.m.
METRO THEATRE BAHADURPURA, 11:00 a.m., 2:00, 6:00, 9:00 p.m.

100% FAMILY ENTERTAINMENT (HIT SUPER HIT) నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.10pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 11.15am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.10pm
జీఎస్ఎమ్ - మదీనాగూడ 2.05pm
గలేరియా - పంజాగుట్ట 1.15pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.50pm
నెక్లెస్ సత్వ - కావాడిగూడ 11.25am
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 4.40pm
ఎస్ఐ ఎ/సి - వరంగల్ | వేణుమాల్ - నిజామాబాద్ | పరమేశ్వరి 70 - కొత్తగూడెం | దుర్గ క.మం ఎ/సి - జగిత్యాల | తిరుమల 70 ఎ/సి - కరీంనగర్
శ్రీదేవి 70 - హన్మకొండ | GHR కాంప్లెక్స్ ఎ/సి - కోదాడ | నటరాజ్ 70ఎంఎం - సంగారెడ్డి | శ్రీనివాస 70ఎంఎం - సిద్దిపేట | పివిఎస్ 70ఎంఎం - నల్గొండ
శ్రీనివాస - కరీంనగర్ | పివిమాస్ 70 ఎ/సి - ఆర్మూర్ | వెంకటేశ్వర 70 - మంచిర్యాల | దర్శన్ 70ఎంఎం - కామారెడ్డి | రామ 70ఎంఎం - వనపర్తి
గీతా 70 - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
SUCHIN CINEMAS 9030161717

హనుమకొండలో ట్రాఫిక్ మళ్లింపు

హనుమకొండ కలెక్టరేట్, జూలై12: హనుమకొండలోని అశోకా జంక్షన్ నుంచి హనుమకొండ బస్‌స్టేషన్‌కు వెళ్లే మార్గంలో రోడ్డు మరమ్మతులు నిర్వహించేందుకు వరంగల్ గ్రేటర్ మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఈ నెల 14వ తేదీ (ఆదివారం) ఉదయం వరకు ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టనున్నారు. ఈ కారణంగా ఈ మార్గాన్ని తాత్కాలికంగా మూసివేస్తామని తెలిపారు. బస్‌స్టేషన్‌కు వెళ్లాలనుకున్న వాహనదారులు ఏషియన్ మాల్, బాలసముద్రం, హనుమకొండ చౌరస్తా నుంచి బాలాంజనేయ దేవాలయం మీదుగా చేరుకోవాలని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంజేపీ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు

వరంగల్ ఎడ్యుకేషన్, జూలై 12: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల్లో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా వరంగల్ ఆర్‌సీవో వై. మనోహర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లను నేరుగా సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చునని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్(9866610429), ములుగు (9989991703), మహబూబాబాద్ (7093003078), పాలకుర్తి (9989418015), భూపాలపల్లి (9154102635) తదితర కళాశాలల్లో అర్హతలను బట్టి వివిధ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చునని తెలిపారు.

రైల్వేల అభివృద్ధి నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

కాజీపేట, జూలై 12: కాజీపేటలో రైల్వే పరిశ్రమల అభివృద్ధి, రైల్వే కార్మికుల సంక్షేమంపై శనివారం కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీ కడియం కావ్యతో పాటు, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజులు హాజరుకానున్నారని చెప్పారు. సాయంత్రం 4గంటలు జరిగే ఈ సమావేశానికి రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు, ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు, లోకో పైలెట్‌లు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్, ఇతర సంఘాలు పాల్గొని రైల్వే సమస్యలపై చర్చించాలని రాఘవేందర్ కోరారు.

మక్కలకు రికార్డు ధర

క్వింటాకు రూ. 2,645

మట్టెవాడ, జూలై 12: ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వరంగల్‌లో శుక్రవారం మొక్కజొన్నలకు రికార్డు ధర పలికింది. మొక్కజొన్నలకు క్వింటాల్‌కు రూ.2,645 ధర పలికింది. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ చరిత్రలోనే మొక్కజొన్నలకు ఇంత ధర పలకడం ఇదే తొలిసారి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల కిందట మొక్కజొన్నలు మార్కెట్‌లో రూ.2,400 ధర పలికింది. అది క్రమంగా పెరుగుతూ శుక్రవారం రూ. 2,645కు ఎగబాకింది.

కూతురిని ప్రేమించాడని..

వర్ధన్నపేటలో యువకుడిపై హత్యాయత్నం ● అడ్డొచ్చిన మేనల్లుడికి గాయం ● సినిమా థియేటర్‌లో ఘటన



వర్ధన్నపేట థియేటర్‌లో సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ నర్సయ్య, సీఐ సూర్య ప్రకాష్

వర్ధన్నపేట రూరల్/ వర్ధన్నపేట, జూలై 12 : భారతీయుడు - 2 సినిమా రిలీజ్ సందర్భంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని భారతీయ టాకీస్‌లో సాయంత్రం 6 గంటలకు ఫస్ట్ షో పడింది. సినిమా ప్రారంభమై పది నిమిషాలు కాగానే ఒక్కసారిగా హాహాకారాలు వినిపించాయి. దీంతో థియేటర్‌లో ఉన్న వారంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెనకకు చూస్తే కత్తితో ఓ యువకుడిని పొడుస్తున్న దృశ్యం. దీంతో అందరూ ఒక్కసారిగా బయటకు పరుగులు పెట్టారు. ఏం జరిగిందో తెలుసుకునే సరికి దాడిచేసిన వ్యక్తి కత్తిని అక్కడే వదిలేసి పారిపోయాడు. వర్ధన్నపేట పోలీసులు, స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

మండలంలోని ఇల్లందలో శుక్రవారం కుటుంబసభ్యులు వన భోజనాలకు వెళ్లారు. అక్కడే భోజనాలు చేసి మద్యం సేవించి సాయంకాలం భారతీయుడు-2 సినిమా చూసేందుకు దాదాపు 8మంది వర్ధన్నపేటకు వచ్చారు. థియేటర్‌లో విజయ్ ముందు సీట్లో కూర్చోగా, కృష్ణ అతడి వెనకాలే కూర్చున్నాడు. అప్పటికే కృష్ణ తన వెంట తెచ్చుకున్న కత్తితో సినిమా పడిన 10నిమిషాలకు విజయ్‌ను వెనక నుంచి మూడుసార్లు పొడిచారు. అరుస్తూ వెనక్కి తిరగ్గా పొట్టలో మరోసారి పొడిచి, కత్తి అక్కడే పడేసి బయటకు వెళ్లిపోయాడు. దాడి సమయంలో అడ్డుపడిన కృష్ణ అక్క కుమారుడు గంధం రాజ్‌కుమార్‌కు సైతం కత్తి పోటు పడింది. విజయ్‌తో వచ్చిన వాళ్లు వెంటనే వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన చికిత్స కోసం వరం గల్ ఎంజీఎంకు తరలించారు.

ప్రేమ వ్యవహారమే కారణమా?

ఇల్లందకు చెందిన ఊర కృష్ణ ఓల్డ్ ఐరన్ (పాత ఇనుమ సామగ్రి) షాపు నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన సోదరుడు ఊర రాజ్ కుమార్ సైతం వర్ధన్నపేట పట్టణంలో ఓల్డ్ ఐరన్ షాపు వ్యాపారం చేస్తున్నాడు. రాజ్‌కుమార్ వద్ద మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని అమ్మాపురంనకు చెందిన యువకుడు కల్లెం విజయ్ పనిలో చేరాడు. విజయ్ ఇల్లందలోనే ఉంటూ షాపును చూసుకుంటున్నాడు. కొన్ని నెలల కిందట కృష్ణ కూతురిని ప్రేమించిన విషయంలో విజయ్‌తో గొడవలు జరగగా, వారి సామాజిక వర్గంలో(బుడగ జంగాలు) పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకున్నారు. విజయ్‌దే తప్పని తేల్చి అతడికి దాదాపు రూ.50వేల వరకు జరిమానా విధించారు. దీంతో గొడవ సద్దుమణిగింది. విజయ్ కూడా తనపని తీను యథావిధిగా చేసుకుంటున్నాడు. కానీ తన కూతురుని ప్రేమించిన విషయాన్ని కృష్ణ మనసులో పెట్టుకుని కక్ష పెంచుకున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో శుక్రవారం కృష్ణ కుటుంబంతో పాటు సోదరుడు రాజ్‌కుమార్ కుటుంబం కూడా వనభోజనానికి వచ్చింది. వారితోపాటే కల్లెం విజయ్ కూడా వచ్చాడు. సాయంత్రం అంతాకలిసి సినిమాకు ప్లాన్ చేసుకున్నారు. ఇదే అదునుగా భావించిన కృష్ణ.. వారితోపాటే సినిమాకు వస్తూ వెంట కత్తిని తెచ్చుకున్నాడు. థియేటర్‌లో విజయ్ వెనకాలే కూర్చొని కత్తితో దాడి చేశాడు.

సమాచారం అందుకున్న వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ సూర్య ప్రకాష్‌లు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. దాడి జరిగిన పరిస్థితులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఘటనా స్థలంలో మొబైల్, దాడికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వర్ధన్నపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గంధం రాజ్‌కుమార్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరించారు. గాయాలైన కుటుంబసభ్యులు ఫిర్యాదు అందిన తర్వాత పూర్తి వివరాలను వెల్లడిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.


నిందితుడు కృష్ణ (ఫైల్)


బాధితుడు విజయ్ (ఫైల్)


చికిత్స పొందుతున్న గంధం రాజ్‌కుమార్

నేటి నుంచి ప్యాసింజర్ ప్రారంభం

డోర్నకల్, జూలై 12: విజయవాడ - డోర్నకల్ - భద్రాచలం రోడ్, భద్రాచలం రోడ్ - డోర్నకల్ - విజయవాడ స్టేషన్ల మధ్య నడిచే (07979/07278) ప్యాసింజర్ రైలును శనివారం నుంచి పునరుద్ధరించనున్నట్లు దక్షిణమధ్య రైల్వే శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసినట్లు డీఆర్‌యూసీసీ మాజీ సభ్యుడు షైనూపాష తెలిపారు. గతనెల 27న దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) డోర్నకల్ రైల్వేస్టేషన్‌ను సందర్శించిన సమయంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువెళ్లామని వివరించారు. దీంతో స్పందించిన డీఆర్ఎం రైలు పునరుద్ధరణకు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల షైనూపాషా రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రవీందర్

భార్యను దక్కకుండా చేశారని కక్ష

- ప్లాన్ ప్రకారం అత్తమామల హత్య
- 16 చింతల్‌తండా జంట హత్యల కేసులో నిందితుడి అరెస్టు
- వివరాలు వెల్లడించిన డీసీపీ రవీందర్


నిందితుడు నాగరాజు (ఫైల్)

నర్సంపేట టౌన్, జూలై 12: ప్రేమించి పెళ్లి చేసుకుంటే అత్తమామలు భార్యను తనకు కాకుండా చేశారనే కక్షకట్టి అత్తమామలపై నిందితుడు నాగరాజు దాడి చేసి హత్య చేసినట్టు వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ వెల్లడించారు. శుక్రవారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట పోలీసులు అరెస్టు చేయగా, వరంగల్ డీసీపీ విలేకరుల సమావేశంలో ఘటన వివరాలను వెల్లడించారు.

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ మేకల నాగరాజు అలియాస్ బన్నీకి చెన్నారావుపేట మండలం 16 చింతల్‌తండాకు చెందిన బానోతు దీపిక స్కూల్‌కు వెళ్లే సందర్భంలో (ఐదేళ్ల కిందట) పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. 2023 అక్టోబరులో నాగరాజు, దీపికలు హైదరాబాద్‌కు వెళ్లి నవంబరులో జగదిగిరిగుట్ట వద్ద వివాహం చేసుకున్నారు. ఈ విషయంపై దీపిక తల్లిదండ్రులు హనుమకొండలోని సుబేదారిలో పోలీస్ స్టేషనలో అదేరోజు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. పోలీసులు వారిద్దరిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అప్పుడు దీపిక నాగరాజుతో పాటు వెళ్లింది. కొంతకాలం హైదరాబాద్‌లో ఉండగా, ఇటీవల భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలు జరగగా, నాగరాజుతో ఉండలేనని దీపిక తన తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. అప్పటి నుంచి దీపిక పుట్టింట్లోనే ఉంటోంది. అయితే తన భార్యను తన వద్దకు రాకపోగా, ఆమె తల్లిదండ్రులు తమను వేరు చేస్తున్నారన్న కక్షను పెంచుకున్న నాగరాజు.. వారిని ఎలాగైనా చంపాలని భావించాడు. హైదరాబాద్ నుంచి 5నెలల కిందట గుండెంగకు చేరుకొని ఆటో కిరాయి తీసుకొని నడుపుకుంటున్నాడు. నెల కిందట నెక్కొండలో అంబేద్కర్ సెంటర్ వద్ద కత్తులు అమ్ముతున్న వ్యక్తి వద్ద పదునైన పొడవాటి కత్తిని కొనుగోలు చేశాడు. 16 చింతల్‌తండాకు రెండు, మూడు పర్యాయాలు వెళ్లి దీపిక ఇంటి వద్ద రెక్కీ నిర్వహించాడు.

ఈనెల 11న రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో నాగరాజు తన తాత వద్ద టీవీఎస్ ఎక్సెల్ వాహనం తీసుకొని 16 చింతల్‌తండాకు చేరుకున్నాడు. దీపిక ఇంటి వద్దకు చేరుకున్న నాగరాజు.. ఇంటి బయట రేకులషెడ్డు కింద రెండు మంచాలలో నిద్రపోతున్న దీపిక, దీపిక తల్లి బానోతు సుగుణ, తండ్రి శ్రీనులపై తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. ఇంట్లో నిద్రిస్తున్న దీపిక తమ్ముడు మదన్‌లాల్ మెడపై కత్తితో వేటు వేశాడు. ఈ దాడిలో సుగుణ అక్కడికక్కడే మృతి చెందగా, శ్రీను నర్సంపేట ఏరియా ఆస్పత్రిలో చనిపోయాడు. భయంతో మదన్‌లాల్, దీపికలు పారిపోయారు. ఇంతలో చుట్టుపక్కలవారు రావడంతో నాగరాజు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ విషయంపై మృతుడు శ్రీను తల్లి ఈరమ్మ చేసిన ఫిర్యాదుతో నిందితుడు మేకల నాగరాజు అలియాస్ బన్నీపై కేసు నమోదు చేశారు. ఈనెల 11న నెక్కొండ సీఐ సిబ్బందితో హనుమకొండలోని వడ్డెపల్లి జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు డీసీపీ వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, నెక్కొండ సీఐ చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఫోర్టిఫైడ్ రైస్‌ను అందుబాటులో ఉంచాలి..


ఫోర్టిఫైడ్ రైస్ తయారీ విధానంపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వినియోగదారుల ప్రతినిధులు

కాళోజీ జంక్షన్, జూలై 12: ప్రభుత్వం ఫోర్టిఫైడ్ రైస్‌ను ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. హనుమకొండ రాంనగర్‌లోని జిల్లా వినియోగదారుల సలహా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వినియోగదారుల చైతన్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలందరికీ సంపూర్ణ పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ విధానంపై ప్రజలకు అవగాహన లేకపోవడంతోపాటు పౌర సరఫరాల శాఖలో సమన్వయ లోపం వల్ల నాసిరకం బియ్యం పంపిణీ జరుగుతోందని దామోదర్ అన్నారు. ప్రభుత్వ చౌక డిపోలు, ప్రభుత్వ బియ్యం గోదాముల ద్వారా వినియోగదారులకు ప్రభుత్వ హాస్టళ్లకు సరఫరా అవుతున్న క్రమంలో అవాంతరాల వల్ల ఆహార కల్తీ సమస్యలు ఏర్పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.. ఫోర్టిఫైడ్ రైస్ విధానంపై రాష్ట్రవ్యాప్తంగా ఆహార సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆహార కల్తీ నిరోధక శాఖ ఫోర్టిఫైడ్ రైస్ లైసెన్స్ జారీ వరకే పరిమితం కాకుండా నిరంతర నిఘా పెట్టాలని అన్నారు. సమావేశంలో ఫోర్టిఫైడ్ రైస్ తయారీపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇంకా నిజామాబాద్ వినియోగదారుల సంక్షేమసమితి ప్రతినిధులు పెండోట అనిల్‌కుమార్, నందు ప్రవీణ్, గైనీ రత్నాకర్, వినియోగదారుల మండలి ప్రతినిధులు రావుల రంజిత్‌కుమార్, ఎర్ర అశోక్‌కుమార్, కల్యాణపు శ్యాంసుందర్ పాల్గొని మాట్లాడారు.

మంత్రి సురేఖను కలిసిన ఆర్టీసీ ఆర్ఎం

బాలసముద్రం, జూలై 12: రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను ఆర్టీసీ ఆర్ఎం విజయభాను శుక్రవారం హనుమకొండలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ బస్టాండ్ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని మంత్రిని కోరినట్లు ఆర్ఎం విజయభాను తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో వరంగల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ కె.భానుకిరణ్, హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరమ్‌సింగ్‌లు ఉన్నారు.


మంత్రి సురేఖకు పుష్పగుచ్ఛం అందిజేస్తున్న ఆర్టీసీ ఆర్ఎం విజయభాను

పీడీఎస్ బియ్యం, గుట్కాల పట్టివేత

వరంగల్ క్రైం, జూలై 12: పరకాల ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం ఆకస్మిక దాడులు చేశారు. దాడుల్లో రూ.8లక్షల 26వేల పీడీఎస్ బియ్యం, రూ.1లక్ష 58వేల గుట్కాలు స్వాధీనం చేసుకున్నారు. భారీ స్థాయిలో పీడీఎస్ బియ్యం నిల్వలున్నట్లు సమాచారం రావడంతో టాస్క్‌ఫోర్స్ సీఐ ఎస్.రవికుమార్ ఆధ్వర్యంలో పరకాలలో దాడులు చేశారు. పోలీసుల దాడుల్లో బండి కుమార్ వద్ద రూ.2లక్షల 80వేల బియ్యం, బండి శంకర్ వద్ద రూ.2లక్షల 8వేల బియ్యం, టి.ఐలయ్య వద్ద రూ.3లక్షల 38వేల బియ్యంతోపాటు ఆర్.చంద్రశేఖర్ వద్ద రూ.1లక్ష 58వేల గుట్కాలను స్వాధీనం చేసుకుని నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం స్థానిక పోలీసులు నలుగురిని అప్పగించారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ నిస్సార్‌పాషా, ఏఎస్సై పీవీరావు, కానిస్టేబుళ్లు కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.


పట్టుకున్న పీడీఎస్ బియ్యంతో టాస్క్‌ఫోర్సు పోలీసులు


చెత్తలో ఉన్న అధికారుల చిత్రపటాలు

చాంబర్‌కు వాస్తు దోషం!

ఎంజీఎంలో అధికారుల ఆఫీసుల మార్పు

ఇబ్బందులు పడుతున్న సిబ్బంది, రోగులు

చెత్త బుట్టలోకి పాత సూపరింటెండెంట్ల చిత్రపటాలు

వరంగల్ మెడికల్, జూలై 12: ఎంజీఎం సూపరింటెండెంట్ చాంబర్‌కు వాస్తు దోషం పట్టుకుంది. దీంతో సూపరిం టెండెంట్ పలు కార్యాలయాల మార్పులకు శ్రీకారం చుట్టారు. ఏకంగా రూ.50లక్షల ప్రజాధనంతో నూతన హంగులతో చాంబర్ ఏర్పాటు చేసుకున్నారు. పాత చాంబర్ బాగానే ఉన్నప్పటికీ వాస్తు పేరుతో డెర్మటాలజీ విభాగంలో ఓపీ విభాగం మరో చోటికి మార్చి మరీ చాంబర్ ఏర్పరుచుకున్నారు. అదే విధంగా ఆర్ఎంవో గదులను కూడా నూతనంగా ఏర్పాటు చేశారు. దీంతో పరిపాలన కార్యాలయాన్ని మరోచోట, వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు మరోచోట ఉండటంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అలాగే సెక్షన్లు ఒకచోట.. అధికారులు మరో చోట ఉండటంతో అధికారుల సంతకాల కోసం అక్కడిదాకా వెళ్లాల్సి వస్తోంది. ఎంజీఎంలో కనీస వసతులు లేక రోగులు ఇబ్బందులు పడుతుంటే.. ఉన్నతాధికారి మాత్రం ఇన్ని హంగులతో చాంబర్ ఏర్పాటు చేసుకోవడం అవసరమా..? అని రోగులు ప్రశ్నిస్తున్నారు.

చెత్త కుప్పలో చిత్రపటాలు

ఎంజీఎం ఆస్పత్రిలో పాత సూపరింటెండెంట్‌లకు అవమానం జరిగింది. వారి చిత్రపటాలను చెత్తబుట్టలో పడేశారు. ఎంజీఎం అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైద్యాధికారుల చిత్రపటాలను అలా పడేయడంపై సిబ్బంది, రోగులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎంజీఎం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు పనిచేసిన సూపరింటెండెంట్ల ఫొటోలను సూపరింటెండెంట్ చాంబర్‌లో ఏర్పాటు చేసే ఆనవాయితీ ఉంది. అయితే చాంబర్ ఆధునీకరణ పేరుతో ఈ ఫొటోలను అన్నింటినీ చెత్తబుట్టలో వేశారు. ఎవరు, ఎంతకాలం పనిచేశారనే బోర్డులను కూడా తొలగించారు. ఎంజీఎంకు అమూల్యమైన సేవలు అందించిన ఉన్నతాధికారుల ఫొటోల పట్ల నిర్లక్ష్యం తగదని ఆ శాఖ ఉద్యోగులు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆ చిత్రపటాలను చాంబర్‌లో ఏర్పాటు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.


హనుమకొండ చౌరస్తాలో ఏర్పడ్డ గుంతలు


వడ్డెపల్లి జంక్షన్ వద్ద 'వావ్ వరంగల్' లోగో ఎదుట ఏర్పడ్డ గుంతలు


హనుమకొండ బాలసముద్రం ఏకశిలా పార్కు వద్ద..

గుంతల దారులు.. నగరవాసుల అవస్థలు..


హనుమకొండ బస్‌స్టాండ్ వద్ద గుంతలు


కాజీపేట జంక్షన్‌లో అస్తవ్యస్తంగా..


ములుగురోడ్ జంక్షన్‌లో ఏర్పడ్డ గుంతలు

నగరం ఓ వైపు స్మార్ట్ సిటీగా అడుగులు వేస్తున్న సమయంలో నగర వాసులను గుంతలమయమైన రహదారులు అవస్థల పాలు చేస్తున్నాయి. వరంగల్ నుంచి కాజీపేట వరకు రోడ్లన్నీ అడుగుకో గుంతతో అధ్వానంగా, ప్రమాదకరంగా మారాయి. ముఖ్యంగా జంక్షన్లలో ఏర్పడిన గుంతలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అసలే గుంతల రోడ్లపై ప్రయాణంగా కష్టంగా ఉందనుకుంటుంటే.. వర్షాలకు వాటిలో నీరు నిలిచి ఎక్కడ ఏ గతుకు ఉందో అర్థం కాక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నగర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, రూ.కోట్లలో నిధులు వెచ్చిస్తున్నామని చెబుతున్న పాలకులు, అధికారులకు తమ కష్టాలు కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా రోడ్లకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

- ఫొటోలు : 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, హనుమకొండ



ఆంధ్రజ్యోతి WARANGAL CITY
వరంగల్ సిటీ
6
• వరంగల్ • ఖిలావరంగల్ • గీసుగొండ
శనివారం 13 జూలై 2024



డైరెక్టర్‌కు సన్మానిస్తున్న కార్యదర్శి నిర్మల

మార్కెటింగ్ డైరెక్టర్‌ను కలిసిన కార్యదర్శి

మట్టెవాడ, జూలై 12: ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పోలేపాక నిర్మల శుక్రవారం హైదరాబాద్‌లో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయిని మర్యాదపూర్వకంగా కలిశారు.

కార్యక్రమంలో మార్కెటింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు చిలక నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫసియోద్దీన్ (ముజ్రం), రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, అకౌంటెంట్ రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి రాజేందర్ పాల్గొన్నారు.



వరంగల్ చౌరస్తా నుంచి దిలీప్ స్టోర్ గల్లీలో తెరిచిఉన్న మ్యాన్ హోల్

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

గిర్మాజిపేట, జూలై 12 : వరంగల్ మహానగర పాలక సంస్థ నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణాంతకంగా మారుతోంది. నగరంలో మ్యాన్ హోల్స్ తెరిచి ఉన్నా వాటిని మూసివేయాలనే నాథుడు లేకపోవడంతో నగరవాసులు మండిపడుతున్నారు. వరంగల్ చౌరస్తా దిలీప్ స్టోర్ గల్లీ నిత్యం రద్దీగా ఉంటుంది. వరంగల్ చౌరస్తా నుంచి సీకేఎం ఆస్పత్రి, గోవిందరాజుల గుట్ట మీదుగా వరంగల్ రైల్వేస్టేషన్, వరంగల్ కూరగాయల మార్కెట్, వెంకట్రామ జంక్షన్‌కు వెళ్లేందుకు ఈ గల్లే కీలకం. వరంగల్ చౌరస్తా నుంచి ఈ రోడ్డు దిగగానే ఎడమవైపు మ్యాన్ హోల్ తెరిచి ఉంది. రోజులు గడుస్తున్నా మునిసిపల్ సిబ్బంది వాటిని మూయడం లేదు. ఎదురుగా వచ్చే వాహనానికి సైడ్ ఇచ్చేందుకు పక్కకు జరిగితే మ్యాన్‌హోల్‌లో పడే పరిస్థితి నెలకొంది. అంతేకాదు, చిన్నపాటి వర్షానికే మ్యాన్‌హోల్ నిండి వరద నీరుతో గల్లీ నిండిపోతోంది. రోడ్డు కిరువైపులా మురికి కాలువ సైతం కనిపించని పరిస్థితి ఉంది. ఈ గల్లీలో ఇక్కడపడితే అక్కడ రోడ్డుపై గుంతలు పడడంతో వర్షపునీరు అందులో నిలిచి వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వృద్ధులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి: డీఎంహెచ్‌వో

ఆటోనగర్, జూలై 12: వయోవృద్ధులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి(డీఎంహెచ్‌వో) కాజీపేట వెంకటరమణ సూచించారు. కొత్తవాడలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, వయోవృద్ధులకు సెల్‌ఫోన్ వినియోగం, సైబర్ క్రైమ్‌పై అవగాహన సభలను శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఎంహెచ్‌వో కె.వెంకటరమణ, విశిష్ట అతిథులుగా ఎల్వీజీ ఇండియా కో-ఆర్డినేటర్ పులి శ్యామ్, లీగల్‌ఎడ్ సర్వీస్ కౌన్సిలర్ అడ్వకేట్ సురేష్‌లు హాజరయ్యారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ శిబిరంలో దాదాపు 400మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు ఉచితంగా ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఏం గోపాల్‌రావు పర్యవేక్షణలో 8మంది వైద్యులు, ఇతర సిబ్బందితో ప్రజలకు వైద్య సేవలు అందించినట్లు ఆయన తెలిపారు. శ్యామ్ సైబర్ నేరాలపై అవగాహన, సైబర్ భద్రత, ఆన్‌లైన్ పేమెంట్ వంటి అంశాలపై వివరించారు. సురేష్ మాట్లాడుతూ వయోవృద్ధులు వీలునామా మాత్రమే రాయాలని, గిఫ్ట్ డీడ్ సేల్ డీడ్‌లను చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.మల్లారెడ్డి, ఎస్.సదానందం, ఆర్గనైజింగ్ సెక్రటరీ నన్నపు సంజీవరావు, ఉపాధ్యక్షులు కె.గోవర్ధన్, మల్లికలు, ట్రెజరర్ వెంకటమల్లు, సలహాదారులు రాజేంద్రప్రసాద్, డి.రాజమౌళి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ ధర్నా



కలెక్టరేట్ ముందు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు

వరంగల్ కలెక్టరేట్, జూలై 12: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ ముందు ప్రధాన కార్యదర్శి యార ప్రశాంత్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం దృష్టిసారించి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్‌కు అందజేశారు.

కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్, సభ్యులు మహేశ్, సాయి, ప్రవీణ్, ఈశ్వర్, చందు, నరేశ్, స్వామి, సుధీర్, మానస, రక్షిత, నిఖిత, అఖిల తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షను రద్దు చేయాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ వినతి

కేంద్ర ప్రభుత్వం దేశంలో విద్యారంగాన్ని ప్రైవేట్ పెట్టుబడిదారులకు అప్పగించి నాశనం చేస్తోందని పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు తెలిపారు. ఇటీవల పేపర్ లీకేజీ అయిన నీట్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ ప్రశ్నపత్రాల ప్రచురణను ఎన్‌టీఏ ఏజెన్సీకి ఇచ్చి 24లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం ఆటలాడుకుంటుందని విమర్శించారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో జీవో నెంబర్ 3ను పూర్తిస్థాయిలో అమలుపర్చాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో పీవైఎల్, పీడీఎస్‌యూ నాయకులు ఎలకంటి రాజేందర్, గుర్రం అజయ్, రంజిత్, కరుణాకర్, హరిబాబు, వీరన్న, రాచర్ల బాలరాజు పాల్గొన్నారు.

'బీరన్నస్వామి బోనాలకు ఏర్పాట్లు'

కరీమాబాద్, జూలై 12: తొలిఏకాదశి పర్వదినాన కరీమాబాద్‌లో బీరన్నస్వామి బోనాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కరీమాబాద్ బీరన్నస్వామి దేవస్థాన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కోరే సదానందం, కోరె నాగరాజులు తెలిపారు. శుక్రవారం కరీమాబాద్ బీరన్నస్వామి దేవాలయంలో కమిటీ సభ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఏటా తొలిఏకాదశి రోజున నిర్వహించే బీరన్న బోనాలకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఉత్సవాలకు మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ మురళీధర్‌రావు, బస్వరాజు సారయ్య, ఎంపీ కడియం కావ్య హాజరవుతున్నట్లు తెలిపారు. ఆలయ పరిసర దేవాలయాలను శుద్ధిచేసి సుందరీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు పోలీసు బందోబస్తు నిర్వహించాలని ఏసీపీ నందిరామ్ నాయక్‌ను కోరినట్లు తెలిపారు. 33, 40 డివిజన్ల కార్పొరేటర్ మరుపల్ల రవి, పల్లం పద్మరవి మాట్లాడుతూ తొలి ఏకాదశి పర్వదినాన ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. శ్రీను సభాధ్యక్షత జరిగిన కార్యక్రమంలో కులపెద్దలు దయ్యాల పురుషోత్తం, కోశాధికారి నరిగే లక్ష్మణ్, ఉపాధ్యక్షులు దయ్యాల కృష్ణ, సహాయ కార్యదర్శి దయ్యాల సుధాకర్, ముఖ్య సలహాదారులు కంకల మల్లేశం, కోరె కుమారస్వామి, బండారి రాజేశ్వర్, మండల కొమురెల్లి, ఆర్గనైజర్లు నంద నవీన్, గొట్టె సదానందం, కుండె క్రాంతికుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



కరీమాబాద్ బీరన్నస్వామి దేవాలయంలో సమావేశంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

పాఠశాల గది నిర్మాణానికి విరాళం



విరాళం చెక్కును పాఠశాల నిర్వాహకులకు అందజేస్తున్న శ్రవణ్‌కుమార్

వరంగల్ చౌరస్తా, జూలై 12: ఏవీవీ విద్యా సంస్థలో ఒక తరగతి గది నిర్మాణానికి పూర్వ విద్యార్థి, రిటైర్డ్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఉత్తమ ప్రోగ్రాం అధికారిగా రాష్ట్రపతి నుంచి అవార్డునందుకున్న డాక్టర్ ఆర్.శ్రవణ్‌కుమార్ శుక్రవారం రూ.5లక్షల విరాళాన్ని అందజేశారు. శ్రవణ్‌కుమార్ తన తండ్రి మల్లేశం స్మారకార్థం ఇంగ్లీష్ మీడియంలోని ఒక తరగతి గది నిర్మాణం కోసం విరాళాన్ని ఏవీవీ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ చందా విజయ్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రమౌళి, వనా దేవి, ఎ.విజయ్‌కుమార్, డాక్టర్ అగస్టిల్, చందా శ్రీకాంత్, టి. వాసుదేవులు, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్, సంజీవ, శ్రీధర్, బరుపాటి గోపి, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొక్కలు పెంచడం సామాజిక బాధ్యత

గీసుగొండ, జూలై 12: మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ప్రతీ ఒక్కరి సామాజిక బాధ్యతని ఎంఈవో చదువుల సత్యనారాయణ అన్నారు. వన మహోత్సవం సందర్భంగా వంచనగిరిలోని కస్తూర్బా బాలికావిద్యాలయం, మోడల్‌స్కూల్లో మండల నోడల్ అధికారి రవిందర్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, ఎస్‌వో హిమబిందు, కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ బ్యాగులపై అవగాహన



పేపర్ బ్యాగులపై అవగాహన కల్పిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

పోచమ్మమైదాన్, జూలై 12: ప్లాస్టిక్ బ్యాగుల వాడకం నిర్మూలించేందుకు పేపర్ బ్యాగుల వాడకంపై అవగాహన పెంపొందించుకోవాలని సీకేఎం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మారెడ్డి అన్నారు. దేశాయిపేటలోని సీకేఎం కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు శుక్రవారం పేపర్ బ్యాగ్స్ డేను పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్‌సీసీ విద్యార్థులు షాపుల నిర్వాహకులకు, ప్రజలకు పేపర్ బ్యాగుల వాడకంపై లాభాలను తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్, అనిల్, శ్రీనివాస్, కెప్టెన్ డాక్టర్ పూజారి సతీష్‌కుమార్, స్రవంతి, హరిబాబు పాల్గొన్నారు.

రక్తచరిత్ర

3వ పేజీ తరువాయి

ముగ్గురు పిల్లలను అనాథలుగా చేసిందనే చర్చ జరుగుతోంది.

భూవివాదంలో..

జూలై 1వ తేదీ రాత్రి రాయపర్తి మండలం బురహాన్‌పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్‌పై అదే గ్రామానికి చెందిన పల్లె మల్లేష్, అతడి అనుచరులు భూతగాదాలతో దాడికి పాల్పడ్డారు. మూడు ఎకరాల భూమి విషయంలో వివాదం ఉండటంతో సుత్తెతో తలపై బాదటంతో అక్కడిక్కడే దేవేందర్ మృతి చెందినట్లుగా భావిస్తున్నారు. ప్రస్తుతం నిందితులు పోలీసుల అదుపులో ఉన్నారు.

పోలీసుల నజర్

వరుసగా జరుగుతున్న హత్యలు, దాడులపై పోలీసులు నజర్ వేస్తున్నారు. నేరాలను అరికట్టేందుకు పోలీసులు నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయటం, అదుపులోకి తీసుకోవటం చేస్తున్నారు. వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా స్వయంగా అర్ధరాత్రి కూడా నగరంలోని పలు పోలీస్‌స్టేషన్‌లను తనిఖీలు చేస్తూ పోలీసులను అప్రమత్తం చేస్తున్నారు. అయినప్పటికీ హత్యలు, దాడులకు బ్రేక్ పడటం లేదు. ముఖ్యంగా నగరంలోని మిల్స్ కాలనీ ప్రాంతంలో విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్ లభిస్తుందనే ప్రచారం జరుగుతోంది. నేరాలకు ఇవి కూడా ప్రధానం కావటంతో పోలీసులు వీటిపై కూడా దృష్టి పెట్టాలని, రాత్రిళ్లు పోలీసు పెట్రోలింగ్‌లను పెంచాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వేద పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానం

వరంగల్ కల్చరల్, జూలై 12: వరంగల్ మహా నగరంలోని భద్రకాళి సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయంలో వైదిక స్మార్త ఆగమం కృష్ణ యజుర్వేద అధ్యయనంలో ప్రవేశానికి ఆసక్తిగల వేద విద్యార్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు భద్రకాళి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శేషు భారతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాతృ భాషలో చదువగలిగి, రాయగలిగి విద్యార్థుల నుంచి 8నుంచి 12 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉపనయన సంస్కారం పూర్తయిన వారు సంధ్యావందనం, అగ్నికార్యం, బ్రహ్మయజ్ఞం కంఠస్థం వచ్చిన వారు పాఠశాలలో ప్రవేశానికి అర్హులని తెలిపారు. దరఖాస్తు ఫారాలను భద్రకాళి దేవస్థానం వేద పాఠశాల ఈనెల 13 నుంచి ఇవ్వబడునని విద్యార్థులు దరఖాస్తులను నింపి 22వ తేది వరకు కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

క్రైం న్యూస్

వలస కూలీ హత్య



గీసుగొండ, జూలై 12: వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాక సమీపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వలస కూలీ రవి గురువారం రాత్రి హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం. ఎస్ఎస్‌మిల్లు సమీపంలో రవి వలస కూలీగా వచ్చి పనులు చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం మిల్లు సమీపంలో తలపై తీవ్రగాయంతో మృతి చెంది ఉన్న రవిని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని సీఐ బాబులాల్ పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు మృతదేహాన్ని తరలించారు. హత్యకు పాల్పడిన వారిని గుర్తించేందుకు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మృతుడికి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, అతడి ఆచూకీ తెలిసిన వారు 8712685031, 87126 85240 నంబర్‌లో సంప్రదించాలని సీఐ కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య



గిర్మాజిపేట, జూలై 12 : వరంగల్-కాజిపేట రైల్వేస్టేషన్‌ల మధ్య హంటర్ రోడ్డు శాయంపేట రైల్వేగేటు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి (35) అప్‌లైన్‌లో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు వరంగల్ జీఆర్‌పీ సీఐ జి.నరేష్ తెలిపారు. మృతుడు 5అడుగుల 6అంగుళాలు ఎత్తు, ఎరుపు రంగు శరీరం,నల్లని తల వెంట్రుకలు, గడ్డం, మీసాలు కలిగి బ్లూ కలర్ ట్రాక్ సూట్ ధరించి ఉన్నట్లు సీఐ తెలిపారు. మృతుడి చాతి ఎడమ వైపు మామ్ అని ఎంఎఎం అంగ్ల అక్షరాలు, ఎడమ చేతిపై వైషు లవ్ గుర్తు, కుడి చేతిపై అంగ్ల అక్షరా లతో గాంధీ అనే పచ్చబొట్లు ఉన్నాయి. ఎలాంటి ఆధారాలు లభించలేదని సీఐ తెలిపారు. మృతదేహాన్ని ఎంజిఎం మార్చురిలో భద్రపరిచి హెడ్‌కానిస్టేబుల్ పసునూరి రాజు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. సంబంధీకులు 94415 57232/ 871 26 58585, వరంగల్ జీఆర్‌పీలో సంప్రదించాలని సీఐ కోరారు.

వర్తక వ్యాపారం పేరుతో మోసం

ఒకరి వ్యక్తి అరెస్టు



అరెస్టు చూపుతున్న పోలీసులు

మట్టెవాడ, జూలై 12: వర్తక వ్యాపారం పేరుతో మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు ఏనుమాముల సీఐ పులి రమేశ్ శుక్రవారం తెలిపారు. ఏనుమాముల బాలాజీ నగర్‌కు చెందిన ఇమ్మడి మధుకర్ 12ఏళ్ల నుంచి స్థానికంగా శ్రీకనక మహాలక్ష్మీ ట్రేడర్ పేరుతో అడ్తి వ్యాపారం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. అడ్తిదారుల నుంచి మొక్కజొన్న, నూకలు కొనుగోలు చేసి కమిషన్ కింద అమ్ముకునే వాడన్నారు. ఇదేక్రమంలో అడ్తిదారులను నమ్మించి వ్యాపారం పేరుతో సుమారు రూ. 3కోట్లు మోసం చేసి, రైతుల దగ్గర నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా పరారయ్యాడని తెలిపారు. బాధితుడు జూలూరి కృష్ణమూర్తి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, మధుకర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడి



అరెస్టు చూపుతున్న పోలీసులు

సంగెం, జూలై 12: గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి, నానా బెట్టిన బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. శుక్రవారం తోట్లతండా, వీఆర్ఎన్‌తండాల్లో వర్ధన్నపేట ఎక్సైజ్‌శాఖ అధికారులు గుడుంబా తయారు చేస్తున్నారన్న సమాచారంతో తండాల్లోని తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ భూముల్లో పాతిపెట్టిన డ్రమ్ములను వెలికి తీసి, నానాబెట్టిన వెయ్యి లీటర్ల బెల్లం పానకాన్ని పారబోసినట్టు ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు. తోట్లతండాకు చెందిన మూడు రవి, మూడు భిక్షపతి, మూడు మధు, వీఆర్ఎన్‌తండాకు చెందిన గుగులోతు తిరుపతిలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సై సరిత, సిబ్బంది రమేష్, బాబు, రమేష్‌బాబు పాల్గొన్నారు.

స్థల వివాదంలో ఇరువర్గాల వాగ్వాదం


ఖిలావరంగల్, జూలై12: ఖిలావరంగల్ మధ్యకోటలో ఓ స్థలం విషయంలో శుక్రవారం ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం. మధ్యకోటలోని స్థలంలో ఓ వర్గం తమ స్థలంలో కట్టడం నిర్మించారని,ఆ కట్టడాన్ని తొలగించాలని పట్టుబట్టారు. మరో వర్గం తాము ఏళ్ల నుంచి అదే స్థలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు, స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలను నిర్వహిస్తున్నామని, ఆ కట్టడాన్ని తొలగిస్తే ఊరుకునేది లేదని పట్టుబట్టారు. ఈనేపథ్యంలో కార్పొరేటర్ బైరబోయిన ఉమా-దామోదర్‌యాదవ్, రెండు వర్గాల పెద్దలు మిల్స్‌కాలనీ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ మల్లయ్య ఘటనా స్థలానికి చేరుకుని సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఖిలావరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావు అక్కడికి రప్పించి, వివాదంపై పరిశీలించారు. ఇరువర్గాల వాగ్వాదం చేస్తుండడంతో సమస్య పరిష్కారమయ్యేవరకు ఇరువర్గాలు ఆ స్థలంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టొదని పోలీసులు స్పష్టం చేశారు. అనంతరం ఆ స్థలంలో నిర్మించిన కట్టడానికి తహసీల్దార్ సీజ్ చేశారు. తర్వాత వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్‌కు సమాచారమివ్వడంతో ఆయన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలతో చర్చించి, సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈమేరకు వర్గాలను ఏసీపీ కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు.



వివాదాస్పద స్థలానికి సీల్ వేస్తున్న తహసీల్దార్



స్థానికులతో మాట్లాడుతున్న ఏసీపీ



WANTED TEACHERS
★ Wanted Teacher's To teach 1st to 6th English, Maths, Science, Computer. 6th to 10th Maths, Wardens M/F, Cooks, AVSHS, Dharmaram, WGL. Cont : 9848672108
AJW-188406

WANTED
★ నవోదయ కోచింగ్ సెంటర్‌లో Non-Teaching Staff కావలెను. లేడీ వార్డెన్, లేడీ వంట మనిషి కావలెను. పూర్తిగా హాస్టల్‌లో ఉండే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. భీమారం, హన్మకొండ. సం.ప్ర॥ 9963203554
AJW-188426

WANTED
★ తెలుగు to ఇంగ్లీష్ & ఇంగ్లీష్ to తెలుగు ట్రాన్స్‌లేట్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటింగ్ నాలెడ్జ్ కలిగిన యువతి, యువకులు కావలెను. సం.ప్ర॥ 6305013771
AJW-14256

కావలెను
★ YT Office నందు AD,IC,TM పోస్టులకై 10th, ఇంటర్, డిగ్రీ చదివిన స్త్రీ/పురుషులు, 18-30సం॥ల లోపు కావలెను. జీతం : 15K - 30K. HNK. Cell : 9492505566
AJW-14255

WANTED
★ వరంగల్ అండర్ బ్రిడ్జి దగ్గర ఉన్న పద్మశాలీ పరిణయ పరిచయవేదికలో వివాహములు కుదిరించే విషయములో సహకరించుటకు పనిచేయుటకు స్త్రీ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. Ph: 9440170497
AJH-378

HOUSE FOR SALE
★ HNK కుమార్‌పల్లి-గుడిబండలలో ఇ.నెం.3-7-274, G+2 ఫస్ట్‌ఫ్లోర్ 2 రూములు+పైన డుప్లెక్స్ కలిగిన 55 గజాల ఇల్లు అమ్మబడును. సం.ప్ర॥ 6300944241
AJW-3910

KUDA PLOTS కు EMI సిస్టమ్
★ హన్మకొండకు దగ్గరలో కమలాపూర్ నుండి పరకాల 100 ఫీట్ల రోడ్‌కు 15 ఎకరాలలో KUDA PLOTS నెలకు 10,000/- EMI ద్వారా పొందండి. సం.ప్ర॥ 9666864866
AJW-188425

అడ్మిషన్లకై సంప్రదించండి
★ M.P.H.W (నర్సింగ్) (M/F), 2) ల్యాబ్ టెక్నీషియన్, 3) ఆపరేషన్, అనెస్థీషియా టెక్నీషియన్, 4) ఆప్తాల్మిక్, ఆప్టోమెట్రీ, రేడియోగ్రఫీ. విద్యార్హత : SSC, Inter డిగ్రీపాస్ మరియు ఫెయిల్. సం.ప్ర॥ 9177631014
AJ W-188416

నెం.1 నాటుకోళ్ళు పెంచండి
★ నెం.1 నాటుకోడి పిల్లలు, ఫైటర్ అసీల్, అసీల్, టర్కీ, సీమకోడి పిల్లలను పెంచండి. బై బ్యాక్ కలదు. వరంగల్. సం.ప్ర॥ 9959426718
AJW-188238

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232
3+2 స్కీం కలదు



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL శనివారం 13 జూలై 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి • సంగెం • గీసుగొండ

'వేధింపులే ఎస్సై ఆత్మహత్యకు ప్రధాన కారణం'



శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

నల్లబెల్లి, జూలై 12 : పోలీసు శాఖలో పైఅధికారుల వేధింపులతోనే అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఆయన సతీమణికి వెంటనే ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామానికి ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌తో పాటు పలువురు సభ్యులు చేరుకుని శుక్రవారం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనివాస్ పిల్లలకు ఎక్స్‌గ్రేషియా అందేలా చూడాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉందన్నారు. ఆయన వెంట ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణిగుంట ప్రవీణ్, అమరావతి రాంబాబు, కుంకటి లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, దళిత విద్యావంతుల వేదిక నాయకులు బట్టు సాంబయ్య, బొట్ల నరేష్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి
ప్రభుత్వం అండగా నిలుస్తుంది

• ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

చెన్నారావుపేట, జూలై 12 : పదహారు చింతల్‌తండాలో హత్యకు గురైన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పదహారు చింతల్ తండాకు చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇద్దరు పిల్లల కోసం ప్రభుత్వం తరుపున రూ.4లక్షల 25వేలను అందిస్తామన్నారు. అంతేకాకుండా పిల్లల చదువుల కోసం, రక్షణ కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం నుంచి ఇద్దరికి ఉద్యోగాలను ఇప్పించడానికి కృషి చేస్తామన్నారు. హంతకుడు నాగనాజుకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నెక్కొండ బ్లాక్ కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, తదితరులు ఉన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

నర్సంపేట, జూలై 12 : పెద్దమ్మతల్లి బోనాల పండగ వేడుకలను ముదిరాజ్‌లు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పలు వార్డులకు చెందిన ముదిరాజ్ మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని డప్పుచప్పుళ్ళమధ్య పట్టణలోని వరంగల్ రోడ్‌లోని పెద్దమ్మతల్లి గడికి చేరుకుని, ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి మాట్లాడారు. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పొలబోయిన మురళి, ప్రభాకర్, వెంకటేశర్లు, కౌన్సిలర్ ములుక వినోద, సాంబయ్య, నరేందర్, నరేశ్, రఘు, రామస్వామి, నాయకులు, కుల పెద్దలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, కౌన్సిలర్ బత్తిని రాజేందర్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్‌రావు, మండల కాంగ్రెస్‌అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దమ్మతల్లి బోనాల వేడుకలో బీజేపీ జిల్లా నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు శీలం రాంబాబు, జుర్రురాజు, గోల్యానాయక్, నాయకులు సందీప్, విఘ్నేశ్‌తో పాటు బీజేపీ, మోర్చా నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మడేలయ్య ఉత్సవం

నర్సంపేట, జూలై 12 : రజకుల ఆరాధ్యదైవం మడేలయ్య ఉత్సవాలను, బోనాల వేడుకలను శుక్రవారం రజకసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డుల్లోని రజక మహిళలు బోనాలను ఎత్తుకొని డప్పుచప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా పట్టణ శివారులోని ఎన్టీఆర్ నగర్‌లోని మడేలయ్య ఆలయానికి చేరుకొని, ఆలయంలో ప్రత్యేక పూజలుచేశారు. బోనాలను, నైవేద్యాన్ని సమర్పించారు. మడేలయ్య ఉత్సవంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలుచేశారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు ఐలోని శ్రీను, ప్రధాన కార్యదర్శి కట్టయ్య, కోశాధికారి రాము, గౌరవ సలహాదారులు సారంగం, ఉపాధ్యక్షుడు దేవేందర్, సహాయ కార్యదర్శి మల్లయ్య, సాంబయ్య, సదానందం, రవి, పరమేశ్వర్, భాస్కర్, శ్యామ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి
ప్రత్యేక పథకాలు అమలు చేయాలి

వర్ధన్నపేట, జూలై 12 : ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక పథ కాలను రూపొందించి అమలుచేయాలని తెలంగాణ ముదిరాజ్ మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం వర్ధన్నపేటలో నిర్వహించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభకు వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెరువు, కుంటలపై ముదిరాజ్‌లకు సంపూర్ణ హక్కును కల్పించాలని, మంత్రి వర్గ విస్తరణలో ముదిరాజ్ ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.



WANTED TEACHERS
★ Wanted Teacher's To teach 1st to 6th English, Maths, Science, Computer. 6th to 10th Maths, Wardens M/F, Cooks, AVSHS, Dharmaram, WGL. Cont : 9848672108
AJW-188406

HOUSE FOR SALE
★ HNK కుమార్‌పల్లి-గుడిబండల్‌లో ఇ.నెం.3-7-274, G+2 ఫస్ట్‌ఫ్లోర్ 2 రూములు+పైన డుప్లెక్స్ కలిగిన 55 గజాల ఇల్లు అమ్మబడును. సం.ప్ర॥ 6300944241
AJW-3910

WANTED
★ నవోదయ కోచింగ్ సెంటర్‌లో Non-Teaching Staff కావలెను. లేడీ వార్డెన్, లేడీ వంట మనిషి కావలెను. పూర్తిగా హాస్టల్‌లో ఉండే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. భీమారం, హన్మకొండ. సం.ప్ర॥ 9963203554
AJW-188426

KUDA PLOTS కు EMI సిస్టమ్
★ హన్మకొండకు దగ్గరలో కమలాపూర్ నుండి పరకాల 100 ఫీట్ల రోడ్‌కు 15 ఎకరాలలో KUDA PLOTS నెలకు 10,000/- EMI ద్వారా పొందండి. సం.ప్ర॥ 9666864866
AJW-188425

WANTED
★ తెలుగు to ఇంగ్లీష్ & ఇంగ్లీష్ to తెలుగు ట్రాన్స్‌లేట్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటింగ్ నాలెడ్జ్ కలిగిన యువతి, యువకులు కావలెను. సం.ప్ర॥ 6305013771
AJW-14256

అడ్మిషన్లకై సంప్రదించండి
★ M.PH.W (వర్కింగ్) (M/F), 2) ల్యాబ్ టెక్నీషియన్, 3) ఆపరేషన్, అనస్థీషియా టెక్నీషియన్, 4) ఆప్తాల్మిక్, ఆప్టోమెట్రీ, రేడియోగ్రఫీ. విద్యార్హత : SSC, Inter డిగ్రీపాస్ మరియు ఫెయిల్. సం.ప్ర॥ 9177631014
AJW-169416

కావలెను
★ YT Office నందు AD,IC,TM పోస్టులకై 10th, ఇంటర్, డిగ్రీ చదివిన స్త్రీ/పురుషులు, 18-30సం॥ల లోపు కావలెను. జీతం : 15K - 30K. HNK. Cell : 9492505566
AJW-14255

నెం.1 నాటుకోళ్ళు పెంచండి
★ నెం.1 నాటుకోడి పిల్లలు, ఫైటర్ అసీల్, అసీల్, టర్కీ, సీమకోడి పిల్లలను పెంచండి. బై బ్యాక్ కలదు. వరంగల్. సం.ప్ర.॥ 9959426718
AJW-188238

WANTED
★ వరంగల్ అండర్ బ్రిడ్జి దగ్గర ఉన్న పద్మశాలీ పరిణయ పరిచయవేదికలో వివాహములు కుదిరించే విషయములో సహకరించుటకు పనిచేయుటకు స్త్రీ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. Ph: 9440170497
AJH-378

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232
3+2 స్కీం కలదు

ప్రత్యేకతను చాటుకొంటున్న ముద్దునూర్

దాతల దాతృత్వంతో
మహనీయుల విగ్రహాల ఏర్పాటు



ముద్దునూర్ జీపీ కార్యాలయం



చాకలి ఐలమ్మ, సరస్వతి, కవి మొల్లమాంబ విగ్రహాలు



ముద్దునూర్‌లో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ, అంబేడ్కర్, జయశంకర్, తెలుగు తల్లి విగ్రహాలు

దుగ్గొండి, జూలై 12: దాతల దాతృత్వంతో గ్రామంలో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలు గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. మండలంలోని ముద్దునూర్‌లో 1800 జనాభా, 1290 ఓట్లు ఉన్నాయి. వివిధ రంగాల్లో ప్రత్యేకతను చాటిన వారి విగ్రహాలు నెలకొల్పడంలో ప్రత్యేకతను చాటుకుంది. గ్రామస్థుల ఆలోచనకు తగ్గట్టుగా దాతలు ముందుకు వచ్చి సుమారు 11 విగ్రహాలు ప్రతిష్ఠించారు. ప్రతిష్ఠించిన విగ్రహాలు గ్రామానికే గుర్తింపును ఇచ్చాయి. గ్రామ పెద్దల కృషితో గ్రామానికి చెందివివిధ వృత్తుల్లో స్థిరపడిన వారు స్వగ్రామంపై మమకారంతో విగ్రహాలు ఏర్పాటు చేయగా, కుల సంఘాల ప్రమేయంతో వారి ప్రత్యేకతను చూపే విగ్రహాలను ఏర్పాటు చేశారు.

గ్రామంలో నెలకొల్పిన విగ్రహాలు

గ్రామంలో ప్రధాన కూడలి వద్ద భారత దేశానికి స్వాతంత్ర్య తేవడంలో ముఖ్య పాత్ర వహించిన మహాత్మాగాంధీ, రాజ్యాంగరచయిత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలుగు తల్లి విగ్రహాలను దాతల సహాయంతో ఒకే వేదికపై నెలకొల్పారు. పాఠశాల అవరణలో సరస్వతి విగ్రహం ఏర్పాటుచేశారు. నిజాం దొరలకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మాడెలయ రజక సంఘం వారు ప్రతిష్ఠించారు. గ్రామంలోని శాలివాహన కుమ్మరి సంఘం వారు కవి మొల్లమాంబ విగ్రహాన్ని నెలకొల్పారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి సహకారంతో శ్మశానకంతం వద్ద శివుడు, యమధర్మారాజు, చిత్రగుప్తుడు, సత్యహరిచంద్రుడు విగ్రహాలను నెలకొల్పారు. గ్రామంలో ప్రతిష్ఠించిన విగ్రహాలు ఆకరనీయంగా ఉండిపోవడంతో గ్రామానికి పత్యేక గుర్తింపు లభిస్తుంది.

విగ్రహాల ఏర్పాటు సంతోషదాయకం

రేవూరి సురేందర్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్



గ్రామంలో వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన వారి విగ్రహాలను దాతల సహాయ సహకారాలతో ఏర్పాటు చేయడం సంతోషంగాఉంది. గ్రామస్థుల కృషి ఫలితమే విగ్రహాల ప్రతిష్ఠకు దారితీసింది. విగ్ర హాల ఏర్పాటుతో ప్రత్యేక గుర్తింపు లభించింది.

దాతలకు అభినందనలు

వావిల్లా కుమారస్వామి, కారోబార్



గ్రామంలో అన్ని రంగాలకు చెందిన మహనీయుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. విగ్రహాల ఏర్పాటులో దాతలు, కుల సంఘాల సహకారంఉంది. గ్రామంలో విగ్రహాల ఏర్పాటుతో మండలంలోనే ప్రత్యేక గుర్తింపు లభించింది. విగ్రహాలు నెలకొల్పిన దాతలకు అభినందనలు.

సదరం శిబిరం సక్సెస్

వర్ధన్నపేట, జూలై 12 : వర్ధన్నపేటలో శుక్రవారం నిర్వహించిన సదరం శిబిరం విజయవంతమైంది. 73 మంది దివ్యాంగులు నిర్ధారణ పరీక్షలకు హాజరయ్యారు. అర్హులైన దివ్యాంగులందరికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయం నుంచి సర్టిఫికెట్లు అందజేస్తారని డీఆర్‌డీఏ పెన్షన్ విభాగం అధికారులు పేర్కొన్నారు. సదరం శిబిరంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహస్వామి, డాక్టర్ చందునాయక్, ఫిజియోథెరపిస్టు నర్సింహారెడ్డి, వేణు, డాక్టర్ భరత్, డీఆర్‌డీఏ సదరం విభాగం అధికారులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల తనిఖీ

నెక్కొండ, జూలై 12 : మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామంలో రేషన్ షాపులను శుక్రవారం తనిఖీ చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి స్వప్న తెలిపారు. రేషన్ షాపు నెంబరు-2లో రికార్డుల ప్రకారం ఉండాల్సి స్టాక్ కంటే రెండు క్వింటాల బియ్యం తక్కువగా ఉన్నాయని, రేషన్ షాపు నెంబరు 29లో రికార్డుల ప్రకారం ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని పౌరసరఫరాల ఉన్నతాధికారులకు తెలుపుతామన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సీఐలు అనిల్, రాకేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

హార్టికల్చర్ అధికారిగా తరుణ్



నెక్కొండ, జూలై 12 : నెక్కొండ డివిజన్ హార్టికల్చర్ అధికారిగా తరుణ్‌ను నియమించినట్లు జిల్లా హార్టికల్చర్ అధికారి ఆర్.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. నెక్కొండ, చెన్నారావుపేట, ఖానాపురం మండలాల్లోని గ్రామాల రైతులు ఉద్యానవనానికి సంబంధించిన సహాయం కోసం తరుణ్‌ను సంప్రదించాలన్నారు. ఉద్యానవనానికి సంబంధించిన వివరాల కోసం 8977714053 నంబరులో సంప్రదించాలన్నారు.

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపాలి

వర్ధన్నపేట రూరల్, జూలై 12 : విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడంతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని హెచ్ఎం విజయ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ కృష్ణ, ఉపాధ్యాయురాలు సుజాత రూ.10వేల విలువైన క్రీడాసామగ్రిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ క్రీడలు మానసికంగా, శారీరకంగా ఎంతో దోహదపడతాయన్నారు. మారుమూల గ్రామాల నుంచి ఎంతో మంది క్రీడా రంగంలోరాణించి ఉన్నత స్థాయికి వెళ్లారని గుర్తుచేశారు. వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానాల్లోకి రావాలని సూచించారు. కార్యక్రమంలో పీఈటీ భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వలస కూలీ హత్య



మృతుడు రవి

గీసుగొండ, జూలై 12: వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాక సమీపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వలస కూలీ రవి గురువారం రాత్రి హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఎస్ఎస్ మిల్లు సమీపంలో రవి వలస కూలీగా వచ్చి పనులు చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం మిల్లు సమీపంలో తలపై తీవ్రగాయంతో మృతి చెంది ఉన్న రవిని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని సీఐ బాబులాల్ పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు మృతదేహాన్ని తరలించారు. హత్యకు పాల్పడిన వారిని గుర్తించేందుకు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మృతుడి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, అతడి ఆచూకీ తెలిసిన వారు 87126 85031, 87126 85240 నంబర్‌లో సంప్రదించాలని సీఐ కోరారు.

ఉన్మాదిని కఠినంగా శిక్షించాలి

చెన్నారావుపేట, జూలై 12 : మండలంలో జంట హత్యలు చేసిన ఉన్మాదిని కఠనంగా శిక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య అన్నా రు. శుక్రవారం మండలంలోని 16 చింతల్‌తండాలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటంబానికి ప్రభుత్వం రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియాను ఇవ్వాలన్నారు. ఆయన వెంట యాకుబ్, పరికి మధుకర్ తదితరులు ఉన్నారు. అలాగే బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు బోడ బద్దునాయక్, మురళినాయక్, మాజీ సర్పంచ్ శారదగణేష్ పరామర్శించారు.

ఉత్తమ బోధనతోనే గుర్తింపు

వర్ధన్నపేట, జూలై 12 : ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని మండల నోడల్ అధికారి, వర్ధన్నపేట ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రాపాక సదానందం అన్నారు. మండలంలోని దమ్మన్నపేట ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి ఇటీవల బదిలీపైవెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం దమ్మన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండ రమేష్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యావతి, శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి ఎదుట మృతురాలి బంధువుల ఆందోళన



ఆందోళన చేస్తున్న మృతుల బంధువులు, క్షమించమని వేడుకుంటున్న ఆస్పత్రి వైద్యుడు (ఇన్‌సెట్‌లో) మృతురాలు ఓదమ్మ

నర్సంపేట టౌన్, జూలై 12 : వైద్యుల నిర్లక్ష్యం వల్లే వృద్ధురాలు రాలి మృతి చెందినట్లు మృతురాలి బంధువులు ఓ ప్రైవేట్ ఆస్పత్రిఎదుట ఆందోళన చేసిన సంఘటన శుక్రవారం నర్సంపేట పట్టణంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం... నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన బాషబోయిన ఓదెమ్మ (70) మోకాళ్ల నొప్పులతో నర్సంపేట పట్టణంలోని నెక్కొండరోడ్‌లో నర్సంపేట న్యూరో స్పెషాలిటీ ఆస్పత్రిలో శుక్రవారం చేరింది. ఈ క్రమంలో వైద్యులు ఓ సెలైన్ బాటిల్ ఎక్కించి, ఇంజక్షన్ వేశారు. ఇదే సమయంలో ఓదెమ్మకు గుండెపోటు రావడంతో మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఓదెమ్మ చనిపోయిందంటూ మృతుల బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలతో చర్చించి సమస్య సద్దుమణిగేలా చేశారు. ఈ విషయంపై ఆస్పత్రి వైద్యుడు అమృత్‌రెడ్డిని వివరణ కోరగా వైద్యుల నిర్లక్ష్యం ఏం జరగలేదని తెలిపాడు. ఇదిలావుండగా బంధువుల వైద్యుడిని నిలదీయగా చేతులు జోడించి ఐయాం సారీ అంటూ వెళ్లిపోవడం గమనార్హం.

విద్యుత్ అధికారుల 'ప్రజాపాలన' సందర్శన



దరఖాస్తు, ఫిర్యాదులను పరిశీలిస్తున్న డీఈ

నర్సంపేట, జూలై 12 : పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాన్ని విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం సందర్శించారు. ఆన్‌లైన్‌లో విద్యుత్ సమస్యల గురించి వినియోగదారులు గృహజ్యోతి కింద పెట్టుకున్న దరఖాస్తులు, సమస్యల నమోదును మునిసిపల్ ఉద్యోగులతో కలిసి విద్యుత్‌శాఖ డీఈ శ్రీధర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి పథకంలో అర్హులైన వారికి ఏమైనా తప్పులు ఉన్నా యూఎస్‌సిఎన్‌తో సవరణ చేసుకునే తీరును పరిశీలించామన్నారు. గృహజ్యోతిలో దరఖాస్తు చేసుకొని తప్పుడు సర్వీస్ నంబర్ ఇచ్చినా, కిరాయి ఇంటి నుంచి వేరే ఇంటికి మారినా సర్వీస్ నంబరును సవరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని డివిజన్‌లోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ శ్రీధర్, మునిసిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

గృహజ్యోతికి దరఖాస్తు చేసుకోవాలి

వర్ధన్నపేట : గృహజ్యోతి పథకానికి వినియోగదారులు గతంలో దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. దరఖాస్తు సమయంలో పొరపాట్లు, తప్పుడు సమాచారం ఇచ్చి లబ్ధిపొందని వినియోగదారులకు ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇచ్చిందని విద్యుత్ శాఖ జిల్లా అధికారులు ఆనందం, భిక్షపతి శుక్రవారం తెలిపారు. గ్రామ పంచాయతీకి చెందిన వారు ఎంపీడీవో కార్యాలయంలో, మునిసిపాలిటీకి చెందిన వారు మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కేంద్రంలో తమ వివరాలు సరి చేసుకోవాలని వారు సూచించారు.

సహజ వనరులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు



ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు

వర్ధన్నపేట రూరల్, జూలై 12 : ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను ధ్వంసంచేస్తే కఠిన చర్యలు తప్పవని వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌లు హెచ్చరించారు. శుక్రవారం రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో సంయుక్తంగా మండలంలోని ల్యాబర్తి గ్రామ ఆకేరు వాగులో ఆకస్మిక దాడులు నిర్వహించి, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను సీజ్ చేశారు. వారు మాట్లాడుతూ ఆకేరు వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆకేరు వాగు పరివాహక ప్రాంతాల్లో కూడా రైతులు, ఇతర వ్యక్తులు అనుమతులు లేకుండా ఇసుకను తీయడం, తరలించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తచరిత్ర

(3వ పేజీ తరువాయి)

ముగ్గురు పిల్లలను అనాథలుగా చేసిందనే చర్చ జరుగుతోంది.

భూవివాదంలో..

జూలై 1వ తేదీ రాత్రి రాయపర్తి మండలం బురాహన్‌పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్‌పై అదే గ్రామానికి చెందిన పల్లె మల్లేష్, అతడి అనుచరులు భూతగాదాలతో దాడికి పాల్పడ్డారు. మూడు ఎకరాల భూమి విషయంలో వివాదం ఉండటంతో సుత్తెతో తలపై బాదటంతో అక్కడిక్కడే దేవేందర్ మృతి చెందినట్లుగా భావిస్తున్నారు. ప్రస్తుతం నిందితులు పోలీసుల అదుపులో ఉన్నారు.

పోలీసుల నజర్

వరుసగా జరుగుతున్న హత్యలు, దాడులపై పోలీసులు నజర్ వేస్తున్నారు. నేరాలను అరికట్టేందుకు పోలీసులు నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయటం, అదుపులోకి తీసుకోవటం చేస్తున్నారు. వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా స్వయంగా అర్ధరాత్రి కూడా నగరంలోని పలు పోలీస్‌స్టేషన్‌లను తనిఖీలు చేస్తూ పోలీసులను అప్రమత్తం చేస్తున్నారు. అయినప్పటికీ హత్యలు, దాడులకు బ్రేక్ పడటం లేదు. ముఖ్యంగా నగరంలోని మిల్స్ కాలనీ ప్రాంతంలో విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్ లభిస్తుందనే ప్రచారం జరుగుతోంది. నేరాలకు ఇవి కూడా ప్రధానం కావటంతో పోలీసులు వీటిపై కూడా దృష్టి పెట్టాలని, రాత్రిళ్లు పోలీసు పెట్రోలింగ్‌లను పెంచాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాధక్క సంతాప సభను జయప్రదం చేయాలి

ఖానాపురం, జూలై 12 : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకురాలు, గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమ నిర్మాత చంద్ర పుల్లారెడ్డి సతీమణి రాధక్క సంతాప సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ డివిజన్ నాయకుడు గట్టి కృష్ణ అన్నారు. ఈ నెల 14న వరంగల్‌లోని రోటరీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించే రాధక్క సంతాప సభను విజయవంతం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్లను శుక్రవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా విప్లవ ఉద్యమాలలో ఎన్నో కీలకమైన బాధ్యతలు వహించిన రాధక్క మరణం పీడిత ప్రజలకు తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, సులోచన, సుజాత, రమేష్, నర్సయ్య, సుజాత, రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖానాపురం, జూలై 12 : మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరాలో నేడు(శనివారం) అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సంపత్ శుక్రవారం తెలిపారు. ఖానాపురం, మంగళవారిపేట, అశోక్‌నగర్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమత్తు పనులు చేపడుతున్నందున ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరపరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

● నెక్కొండ : నెక్కొండ మండలంలోని రెడ్లవాడ, పత్తిపాక, నాగారం గ్రామాల్లోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిల్లోని గ్రామాల్లో ఈ నెల 13తేది ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని నర్సంపేట డీఈ ఆర్.శ్రీధర్ శుక్రవారం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఖానాపురం, జూలై 12 : మండల కేంద్రంలో ఆటో పల్టీ కొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ప్రయాణికులతో ఆటో బుధరావుపేట నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న క్రమంలో మండల కేంద్రంలోని రెండో బస్టాండ్‌లో గేదెలు ఆటోకు అడ్డుగా వచ్చి తాకడంతో ఆటోను అదుపు చేసే క్రమంలో ఆటో పల్టీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న షకీరా అనే మహిళతో పాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి.

ఆటోను ఢీకొన్న కారు..

వర్ధన్నపేట : వర్ధన్నపేట శివారులో కూలీలతో వెళుతున్న ఆటోను కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మహిళా కూలీలు గాయపడ్డారు. ఆటోలో సుమారు 8 మంది కూలీలు పని ముగించుకొని వస్తున్న క్రమంలో కారు ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళల్లో తాండ్ర అనూష, తాండ్ర సారమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఎస్సైగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ



దుగ్గొండి, జూలై 12 : మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఎస్సైగా నీలోజు వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన జక్కుల పరమేశ్ బదిలీపై వీఆర్‌కు వెళ్లగా హనుమకొండ జిల్లా వంగరలో ఎస్సైగా పనిచేసిన వెంకటేశ్వర్లు బదిలీపై వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణకు కృషిచేస్తానన్నారు.

నల్లబెల్లి ఎస్సైగా ప్రశాంత్‌బాబు..



నల్లబెల్లి: నల్లబెల్లి ఎస్సైగా ప్రశాంత్‌బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రామారావు బదిలీపై హనుమకొండకు వెళ్లారు. హనుమకొండలో పని చేసిన ప్రశాంత్‌బాబు ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌బాబు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

దుగ్గొండి, జూలై 12 : గ్రామాల్లో సీజనల్ వ్యాదులపై జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్ ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని, మల్లంపల్లిలోని పల్లె దవాఖానాలను శుక్రవారం ఆయన సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా సిబ్బంది తగు సూచనలు చేయాలన్నారు. ఆస్పత్రిలో ఎక్కువ మంది చికిత్సలు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఓపీల సంఖ్య పెంచాలని, ప్రసవాలు ఎక్కువయ్యే విధంగా చూడాలన్నారు. డాక్టర్ కిరణ్‌రాజు, డాక్టర్ భారత్, హెచ్ఈవో సాంబయ్య, సీహెచ్ సలోమీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



ప్రీతమ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వర్ధన్నపేట రూరల్, జూలై 12 : రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నగారగారి ప్రీతమ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండలంలోని కట్ర్యాలకు కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జ రవీందర్‌రెడ్డి, జిల్లా బీసీ విభాగం కార్యదర్శి గజ్జెల సదయ్యలు ప్రీతమ్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి సతీష్, ఐత ప్రవీణ్, తీగల సునిత, కొండేటి మధుకర్, కందిక ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

సంగెం, జూలై 12 : గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి, బెట్టిన బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. శుక్రవారం తోట్లతండా, వీఆర్ఎస్‌తండాల్లో వర్ధన్నపేట ఎక్సైజ్‌శాఖ అధికారులు గుడుంబా తయారు చేస్తున్నారన్న సమాచారంతో తండాల్లోని తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ భూముల్లో పాతిపెట్టిన డ్రమ్ములను వెలికి తీసి, వెయ్యి లీటర్ల బెల్లం పానకాన్ని పారబోసినట్టు ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు. తోట్లతండాకు చెందిన మూడు రవి, మూడు భిక్షపతి, మూడు మధు, వీఆర్ఎస్‌తండాకు చెందిన గుగులోతు తిరుపతిలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సై సరిత, సిబ్బంది రమేష్, బాబు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.